


# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



సినిమా రంగంలో విజయావారి బేనర్‌కి ఒక ప్రత్యేకతవుంది. వారు పక్కా సినిమా స్క్రిప్ట్ తయారుచేసుకునిగాని చిత్రీకరణ మొదలుపెట్టే ప్రశ్నే లేకుండా ప్రతి సంవత్సరం సంక్రాంతి కానుకగా సినిమాలు రిలీజు చేసేవారు. భవిష్యత్తులో ఎదురులేని హీరో, హీరొయిన్లుగా ఎదిగినప్రముఖులు, లబ్ధప్రతిష్ఠులు తొలిరోజుల్లో నెలవారీ జీతాలతో 'ఇగో ప్రాబలమ్స్' తలెత్తకుండా దర్శక, నిర్మాతలకి లోబడి క్రమశిక్షణతో ఒకే త్రాటిపై నడిచి పనిచేసేవారు. సాంకేతికబృందం సరేసరి–అంతా కలిసి ఒకే కుటుంబంలా మసలుకునేవారు. అది సినిమాల స్వర్ణ యుగం. అందువల్ల సినిమాచూస్తున్నంతసేపూ వినోదంతోపాటు ప్రేక్షకులు ఆయా పాత్రలతో తాదాత్మ్యంచెంది సన్నివేశపరంగా ఆయా అనుభూతులను నవరసభరితంగా పంచుకోవడం జరిగేది. పాటలుగాని, నృత్యాలుగాని అశ్లీలం చోటుచేసుకోకుండా సందర్భానుసారంగా, సాంప్రదాయరీతిలో పాలల్లో నీళ్ళలాగా కలిసిపోయి ఆహ్లాదాన్ని కలిగించేవి.

హాస్యం పాత్రోచితంగా కథాస్రవంతిలో కలిసిపారేది. వాస్తవికత,నాటకీయత, కాల్పనికత,సృజనాత్మకత సమపాళ్ళలో రంగరించినట్లుగా పడుగుపేకగా సాగేవి. ఒక దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు పోటీపడి నటించడమేగాక డైరెక్టర్ నుండి లైట్‌బోయ్ వరకు కథాచర్చల్లో పాల్గొని శ్రద్ధాసక్తులు చూపేవారు. 'జనం కోరేది మనం చేయాలి' అనే సంకల్పంతో జనరంజకంగా వినోదాన్ని అందించేవారు. 'షావుకారు' మొదలుకొని 'బృందావనం' వరకు ఎన్నో సినిమాలు తదుపరి చిత్రాలకు ఒరవడిగా , గీటురాళ్ళగా వెలిశాయి.(బ్లాక్ బస్టర్ క్లాసిక్స్‌తో పాటు కొన్ని ఫ్లాప్స్ కూడా జతగూడటం అనూహ్యం!)

అంతేకాక 'విజయా పతాక' సినిమాల్లోఎవరినీ నొప్పించకుండా సమకాలీన సాంఘిక సామాజిక సమస్యల ప్రస్తావన ఉండేది. పాటలు సందేశాత్మకంగా ఉండేవి. సంభాషణలు నిజజీవితానికి దర్పణం పట్టేవిగా మలచబడేవి. ఏ పాత్ర నిర్మాణంలోనూ అనౌచిత్యం కనిపించకపోగా, ఆ పాత్రలేనట్లు ఊహిస్తే లోటుగా,వెలితిగా, అసహజంగా అనిపించేది. ఆ 'జిగిబిగి' అంత పకడ్బందీగా ఉండేది. సంభాషణాచాతుర్యానికీ, చమత్కారాలకీ , సామెతలకీ, జాతీయాలకీ, లోకోక్తులకీ, నానుడులకీ కొదవలేదు. మాటలు,పాటలు సానబట్టిన చురకత్తుల్లా పదునుగా, మణిమాణిక్యాల్లా తళుక్కుమంటూ, కొత్త ఆవకాయఘాటులా చురుక్కుమంటూ, తేటతెనుగు తేనెలూరుతూ, భాషనేర్చేవాళ్ళకు పాఠ్యగ్రంథాల్లా ఉండేవి. మచ్చుకి ఒక్క పొల్లుమాటకూడా కానరాకుండా ప్రసిద్ధరచయితలు శ్రద్ధ తీసుకునే వాళ్ళు. పాటలు రసగుళికలే! గాత్రశుద్ధిగల గాయనీ గాయకుల గళాలనుండి జాలువారి అజరామరంగా ఆబాలగోపాలపు నాలుకలపై నర్తించేవి. కళ, ఫొటోగ్రఫీ, సినిమటోగ్రాఫీ బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో కూడా అత్యున్నత ప్రమాణాల్లో అబ్బురపాటుగొలిపేవి. సాధారణ ప్రేక్షకుడిని కూడా సహజత్వంతో మొదలుపెట్టి, ఊహాలోకాల్లోకి తీసుకుపోయేవి.అంతర్లీనంగా సమాజానికి మేలుచేసే ఏదో ఒక సందేశం లేకుండా ఏ సినిమా ఉండేదికాదు.

# గుండమ్మ కథ - 7

సోఫాలో కూర్చున్న గుండమ్మ పక్కన నిలబడి అంజి విసనకర్రతో విసురుతూవుంటాడు.

అంజి: గుండత్తా గుండత్తా, గంటన్న మళ్ళీ ఏదో మోసుకొస్తున్నాడు.

గంటన్న: చెల్లాయ్. అనుకున్నంతా అయింది. కొంప మునిగింది.

గుండమ్మ: ఏంటన్నయ్యా?

గంట: గోపాలం గారింటికి ఎవరో వచ్చారంట. మనమ్మాయి వాడితోనే తిరుగుతోంది.

గుండ: అయ్యో అయ్యో.

అంజి: ఏంటి గంటన్నా నువ్వు మరీనీ? గుండత్తకి చాడీలు చెప్తావ్? వెంట మన బుల్లోడున్నాడుగా. ఏం భయం లేదు.

గంట: పెళ్ళికానిపిల్ల అలాతిరిగితే ఎలాగోయ్?

అంజి: భలే చెప్పావులే. పెళ్ళయితే మొగుడు తిరగనిస్తాడేవిఁటి? ఇవన్నీ పట్టుకోకు గుండత్తా. ఆళ్ళే వస్తారులే... అదుగో వచ్చారు.——సరోజ ప్రవేశం.

గుండ: ఇటురా. ఎక్కడికెళ్ళావే?

సరో: సినిమాకెళ్ళానమ్మా.

గుండ: చాల్లే నీ అబద్ధాలు నా దగ్గిరా?వాడెవడితోనో  తిరుగుతున్నావటగా?

సరో: ఎవరుచెప్పింది?

అంజి: ఇంకెవరు? పనీపాటాలేనోడున్నాడుగా? గంటన్నా.

సరో: ఏం వెళితే? డబ్బివ్వడానికి వెళ్ళాను. ఏం తప్పా?

గుండ: తప్పా తప్పున్నరా? ఇంకమరి పోవడానికి వీల్లేదు. పెళ్ళికానిపిల్లవు. ఇలాగైతే నిన్నెవడు పెళ్ళి చేసుకుంటాడే?

అంజి: ఎవడో ఎందుకు గుండత్తా చిట్టెమ్మకి ? ఆ బుల్లోడు నచ్చాడేమో కనుక్కో. ఆడికే ఇచ్చి ముడిపెట్టేద్దాం.

గుండ: చాల్లే నీ సలహా. నిక్షేపపంలాంటి సంబంధం చూసిపెట్టాను. మామగారొచ్చి పిల్లనుకూడా చూసుకుని వెళ్ళారు.

అంజి: అట్టాగా. ఆ సంగతి నాకేం తెలుసు? ఇదుగో చిట్టెమ్మా. ఐతే తప్పే. అమ్మ ఒకర్ని మాట్టాడి నువ్వు ఇంకొకర్ని చూసుకుంటే ఇద్దర్నీ మనమేం చేసుకుంటాం చెప్పు?  ఏమైనాసరే నువ్వు బైటికి పోవడానికి వీల్లేదు.

సరో: మధ్యలో నీ పెత్తనమేమిటి నామీద?

గుండ: ఇకమీదట వాడిదే పెత్తనం. నువ్వక్కడికి పోఓవడానికి వీల్లేదు. అంతే. అంజీ  బైటికిపోతే కాళ్ళు విరగ్గొట్టు.

అంజి:ఓ.

సరో: హుఁ.——విసురుగా మేడమీదికి పోతుంది.

★★★

జమీందార్ గారింట్లో-–  నౌకరు చనవుగా –అబ్బాయిల దగ్గర్నించేనా ఉత్తరాలు?

సోఫాలో రామభద్రయ్య: ఆఁఆఁ. వాళ్ళ దగ్గర్నుంచే. విడివిడిగా రాశారు. అంజికి వాళ్ళే పెళ్ళికూడా చేస్తారుట! రెండో ఉత్తరం చించి——

“ప్రియమైన నాన్నగారికి రాజా నమస్కారములు. గుండమ్మగారి కూతుర్ని కలుసుకున్నాను. పిల్లమంచిదే. తల్లి గారాబం చేసినా కూతుర్ని కట్టుదిట్టాలలో పెట్టింది. ఈ మధ్య నాతో చనువుగా తిరుగుతున్నదని కూతురుని కట్టుదిట్టంచేసింది. రేపు నేనే వాళ్ళింటికి వెళ్తున్నాను. వెళ్ళి ఏ సంగతీ తేల్చి మీకు ఉత్తరం రాస్తాను. ఇట్లు.. రాజా”... మొత్తానికి గట్టివాళ్ళే. అహ్హహ్హ.

★★★

గుండమ్మ ఇంటికి సూటుబూటుతో రాజా వస్తాడు. అంజి కుర్చీలో కునికిపాట్లు తీస్తూ ఉంటాడు. రాజా ఈల వేస్తాడు. అంజి సరోజ మేడమీదవుందని సైగల్తో చెప్పి రాజాని సోఫాలో కూర్చోపెడతాడు.

అంజి: బుల్లెమ్మా ఓ బుల్లెమ్మా- ఎవరో వచ్చారు చూడు.

లక్ష్మి వచ్చి: ఎవరండీ?

రాజా: నేను రామభద్రయ్యగారి అబ్బాయిని.

లక్ష్మి: అలాగా-అంజితో——మన సరోజని చూడ్డానికి వచ్చారు.

అంజి: ఓహో. అదా తిరుగుడు? చిట్టెమ్మని చూడ్డానికి వచ్చావా బుల్లోడా?

లక్ష్మి: మా అమ్మ ఎక్కడికో బైటికి వెళ్ళింది. ఇప్పుడే వచ్చేస్తుంది. ఉండండి కాఫీ తీసుకు వస్తాను. —లోనికిపోతుంది. అంజి లక్ష్మిని చూపించి ఎలా వుందని సైగలతో అడుగుతాడు. రాజా బాగుందని సైగలతో చెప్తాడు.

అంజి: చిట్టెమ్మా-ఓ చిట్టెమ్మా. నీకోసం ఎవడో బుల్లోడొచ్చాడు. —పైన సరోజ మొహం రాజాని చూసి వికసిస్తుంది. మేడదిగి వస్తుంది. రాజా మెట్లవద్దకి వస్తాడు. అంజి సరోజని దిగనివ్వకుండా అడ్డుకుంటాడు. :ఇదుగో ఇదుగో బుల్లెమ్మా నువ్వు బైటికి పోవడానికి వీల్లేదు.

సరో: అంజీ నువ్వు చాలా మంచివాడివిగా. వెళ్ళనివ్వు.

అంజి:ఉహుం.

సరో: అంజీ అంజీ. నీకు దణ్ణం పెడతాను అంజీ. నామాటవినవూ?

అంజి: ఐతే నువ్వు పోవద్దు. బుల్లోడిని పైకి పంపుతా. నువ్వెళ్ళు బుల్లోడా. వెళ్ళు. —దారి ఇస్తాడు. రాజా,సరోజ పైకి వెళ్తారు. లక్ష్మి కాఫీ తెస్తుంది.

అంజి: ఎవరూ? తమ్ముడా? పైకి పంపాలే.

లక్ష్మి: తమ్ముడూ!?

అంజి: ఇప్పుడే వరస కలిపాలే.

లక్ష్మి: కాఫీ ఇచ్చి వస్తాను.

అంజి: ఊం. --లక్ష్మిని అడ్డుకుని. :పైన వాళ్ళేవో సరసాలాడుకుంటుంటే మధ్యలో నువ్వెందుకు అక్కడికి? ఉండు మనం ముచ్చట్లాడుకుందాం.——కాఫీ కప్పు తీసుకుని తాగుతూ——

పాట

కోలో కోలోయన్న కోలో నా సామి కొమ్మలిద్దరు మాంచి జోడు...
కోలో కోలోయన్న కోలో నా సామి కొమ్మలిద్దరు మాంచి జోడు...
మేలో మేలో యన్న మేలో నా రంగ, కొమ్మలకు వచ్చింది ఈడు...
మేలో మేలో యన్న మేలో నా రంగ, కొమ్మలకు వచ్చింది ఈడు...
ఈ ముద్దు గుమ్మలకు చూడాలి జోడు...
కోలో కోలోయన్న కోలో నా సామి కొమ్మలిద్దరు మాంచి జోడు...

బాల బాలోయన్న బాలో చిన్నమ్మి, అందాల గారాల బాలా...
బాల బాలోయన్న బాలో చిన్నమ్మి, అందాల గారాల బాలా...
బేలో బేలోయన్న బేలో పెద్దమ్మి, చిలకలా కులికింది చాలా...
బేలో బేలోయన్న.. జిక్కినకజిన జిక్కినకజిన

బేలో బేలోయన్న బేలో పెద్దమ్మి, చిలకలా కులికింది చాలా...
ఈ బేల పలికితే ముత్యాలు జార...
కోలో కోలోయన్న కోలో నా సామి కోమ్మలిద్దరు మాంచి జోరు...

ముక్కుపైనుంటాది కోపం చిట్టమ్మ... మనసేమో మంచీది పాపం...
ముక్కుపైనుంటాది కోపం చిట్టమ్మ... మనసేమో మంచీది పాపం...
ఇంటికి వెలుగైన దీపం బుల్లెమ్మ... సంత చూసిన పోవు తాపం...
ఇంటికి వెలుగైన దీపం బుల్లెమ్మ... సంత చూసిన పోవు తాపం...
ఇంటుంటే ఎందు రానీదు ఏ లోపం...
కోలో కోలోయన్న కోలో నా సామి కోమ్మలిద్దరు మాంచి జోదు...

గంటన్న, గుండమ్మ ప్రవేశం——గుండ: ఏమిరా అంజీ. ఆ పాటలేవిఁటి?

అంజి: మరేంలేదు గుండత్తా. ఇందాక చిట్టెమ్మని చూద్దామని ఓ బుల్లోడొచ్చాడు. పిలవమన్నాడు. చిట్టెమ్మ కిందదికి దిగిరావడానికి వీల్లేదు. కావాలంటే నువ్వే పైకిపొమ్మన్నాను.

గుండ: ఆరిదద్దమ్మా. నిన్నందుకట్రా కాపలాపెట్టిందీ? నేనే వెళ్ళి లాక్కొస్తాను.——అంజి గుండమ్మని ఆపి :నువేంటీ పానకంలో పుడకలాగ. వాళ్ళేదో ముచ్చట్లాడుకుంటుంటే?

గుండ: పరాయివాళ్ళతో ముచ్చట్లేమిట్రా?

అంజి: ఊరుకో గుండత్తా. నాకామాత్రంతెలీదూ? నేనే పంపించాలే అల్లుడుగారని.

గంట: అల్లుడు? అల్లుడెవరు?

అంజి: అదేదో రామభద్రయ్యగారి కొడుకటగా?

గుండమ్మ–ఆశ్చర్యంగా , సంతోషంగా: ఆఁ నిజవేఁ?

అంజి: బుల్లోడు నాసామిరంగా. మంచి జోరుగా ఉన్నాడులే.

గుండ: అమ్మా సరోజా? అమ్మా సరోజా?——సరోజ,–– వెనకనే రాజా మేడపై ముందుకు వస్తారు.

అంజి: ఏం గుండత్తా. బుల్లోడు బాగున్నాడా?

గుండ: ఆనందంగా :ఊఁ.

గంట: కొంపములిగింది చెల్లాయ్...

(సశేషం)

★★★

COMMENTS